# నేను మీ సేవకుడిని మరోమారు ఆశీర్వదించండి..









సత్తుపల్లి రూరల్: గంగారంలో మాట్లాడుతున్న సండ్ర, తల్లాడ: మాట్లాడుతున్న ఎంపీ బండి పార్థసారథిరెడ్డి, వేంసూరు: పార్టీలో చేరిన వారిలో ఎంపీ బండి పార్థసారథిరెడ్డి, సత్తుపల్లి రూరల్: ర్యాలీలో పాల్గొన్న మహిళలు

## సత్తుపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య

సత్తుపల్లి రూరల్, నవంబర్ 21: సత్తుపల్లి నియోజకవర్గాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ సహాయ, సహకారాలతో రూ.వెయ్యి కోట్లతో అభివృద్ధి చేశా.. అన్ని మౌలిక వసతులు కల్పించా.. నేను ఎమ్మెల్యేగా కాకుండా మీ సేవకుడిగా 15 ఏళ్లుగా మీ మధ్యనే ఉన్నా. మరోమారు ఆశీర్వదించాలంటూ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఓటర్లను అభ్యర్థించారు. సోమవారం మండలంలోని తాళ్లమడ, బేతుపల్లి, గంగారం, రామగోవిందాపురం, పాకలగూడెం, కిష్టాపురం, తుంబూరు, సదాశివునిపాలెం గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో చేయలేని పనులన్నింటినీ పదేళ్లలో పూర్తిచేశామని, ప్రతి గ్రామంలో అన్నిరకాల మౌలిక వసతులు కల్పించామన్నారు. గత 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో జరిగిన అభివృద్ధి ఈ పదేళ్లలో బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధిని ఒక్కసారి పరిశీలించాలన్నారు. ఎన్నికల సమయంలో అందరూ వచ్చి మాటలు చెబుతారని, ఎవరూ నియోజకవర్గాన్ని బాగు చేస్తారో ఆలోచించుకుని ఓట్లు వేయాలన్నారు. సండ్రకు ప్రతి గ్రామంలో నాయకులు, కార్యకర్తలు స్వాగతం పలికారు. మహిళలు ఎదురేగి తిలకం దిద్ది ఆశీర్వదించి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ దొడ్డా హైమావతి, జడ్పీటీసీ కూసంపూడి రామారావు, సర్పంచ్‌లు మందపాటి శ్రీనివాసరెడ్డి, మందడపు నాగమణి, తుమ్మూరు సరస్వతి, బేతిని శ్రీనివాసరావు, దుగ్గిరాల వాణి, మోదుగు నీలిమ, మండల అధ్యక్షుడు యాగంటి శ్రీనివాసరావు, నాయకులు హరికృష్ణారెడ్డి, మాదిరాజు వాసు, రమేశ్‌రెడ్డి, తుంబూరు దామోదరరెడ్డి, దొడ్డా శంకర్‌రావు, మల్లెల ప్రభాకర్, చీపు జగదీశ్, కోటమర్తి సుజాతరావు పాల్గొన్నారు.





సత్తుపల్లి: ప్రచారం నిర్వహిస్తున్న సండ్ర సతీమణి మహాలక్ష్మి, వేంసూరు: కందుకూరులో సండ్ర కుమారులు భార్గవ్, తేజ

**కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి.. ఎంపీ బండి పార్థసారథిరెడ్డి**

తల్లాడ, నవంబర్21: సత్తుపల్లి అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి కార్యకర్త తానే అభ్యర్థిననే భావనతో సండ్ర వెంకటవీరయ్య విజయానికి సైనికుడిలా పనిచేయాలని రాజ్యసభ సభ్యుడు బండి పార్థసారథిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని నారాయణపురం, మల్లారం గ్రామాల్లో పర్యటించారు. అనంతరం నారాయణపురంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ సహకారంతో సత్తుపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన సండ్ర కృషిని ఆయన కొనియాడారు. నాల్గోవసారి సండ్రను అఖండ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పథకాలే సండ్రకు శ్రీరామరక్ష అన్నారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, డీసీసీబీ డైరెక్టర్ గొర్ల సంజీవరెడ్డి, ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ దుగ్గిదేవర వెంకట్‌లాల్, సర్పంచ్ శీలం కోటారెడ్డి, దగ్గుల రాజశేఖర్‌రెడ్డి, దగ్గుల శ్రీనివాసరెడ్డి, జీవీఆర్, తదితరులు పాల్గొన్నారు.

**సండ్ర సతీమణి ఇంటింటి ప్రచారం**

సత్తుపల్లి, నవంబర్ 21: సండ్ర వెంకటవీరయ్య గెలుపు కోసం ఆయన సతీమణి మహాలక్ష్మి మంగళవారం పట్టణంలోని 5వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సండ్ర చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ రాబోయే ఎన్నికల్లో సండ్రను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆమె వెంట నాయకులు నరుకుళ్ల శ్రీనివాస్, గాదె సురేశ్, మేకల భవానీ, మాధురి మధు, రూత్ క్రిష్టియానా తదితరులు పాల్గొన్నారు.

**సండ్ర తనయుల ప్రచారం**

వేంసూరు, నవంబర్ 21: సండ్ర వెంకటవీరయ్య గెలుపు కోరుతూ మండలంలోని కందుకూరు తుంగావారికాలనీలో సండ్ర తనయులు భార్గవ్, తేజ మంగళవారం ప్రచారం నిర్వహించారు. గడపగడపకు తిరుగుతూ కారు గుర్తుపై ఓటు వేసి తమ తండ్రి గెలుపుకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ బూరుగు నాగేశ్వరరావు, నాయకులు గొర్ల ప్రభాకర్‌రెడ్డి, మందపాటి వెంకటరెడ్డి, చల్లా రవీందర్‌రెడ్డి, జబ్బూరి నాగరాజు, రాయల సత్యనారాయణ, బూరుగు ఇస్సాక్, ఆరెంపుల వెంకటేశ్వరరావు, రావూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

**తాళ్లపెంటలో..**

పెనుబల్లి, నవంబర్ 21: సత్తుపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య గెలుపు కోరుతూ మండలంలోని తాళ్లపెంటలో మంగళవారం బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ, బీఆర్ఎస్ మ్యానిఫెస్టో కరపత్రాలు అందజేసి కారు గుర్తుపై ఓటు వేసి సండ్రను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

**భారీ మెజార్టీతో సండ్రను గెలిపించాలి.. ఎంపీ బండి**

వేంసూరు, నవంబర్21: ఈ నెల 30న జరిగే పోలింగ్‌లో కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో సండ్రను గెలిపించి హ్యాట్రిక్ అందించాలని రాజ్యసభ సభ్యుడు బండి పార్థసారథిరెడ్డి తెలిపారు. మంగళవారం అడసర్లపాడు, మొద్దులగూడెం, గూడూరు, కల్లూరుగూడెం గ్రామాల్లో జరిగిన ఆత్మీయ సమ్మేళనాల్లో మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మనస్సున్న మారాజు అని, అన్ని వర్గాల ప్రజలను సంతోషంగా ఉండేందుకు అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి ముందుకు తీసుకువెళ్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పగుట్ల వెంకటేశ్వరరావు, డీసీసీబీ డైరెక్టర్ గొర్ల సంజీవరెడ్డి, మండల అధ్యక్షుడు పాలా వెంకటరెడ్డి, సీడీసీ డైరెక్టర్ పుచ్చకాయల శంకర్‌రెడ్డి, దొడ్డ వెంకటకృష్ణారెడ్డి, దొడ్డ చిన్నకేశవరెడ్డి, మారోజు సురేశ్, కల్లూరుగూడెం ఎంపీటీసీ గొర్ల శ్రీనివాసరావు, మిరియాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిక**

వేంసూరు, నవంబర్ 21: మండలంలోని కల్లూరుగూడెంలో మంగళవారం రాజ్యసభ సభ్యుడు బండి పార్థసారథిరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నుంచి పలుకుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరారు. కొండపల్లి సత్తిరెడ్డి, రేగళ్ల సత్యనారాయణరెడ్డి, రేగళ్ల ప్రతాపరెడ్డి, కోలా భరత్, తుమ్మూరు లక్ష్మారెడ్డి, గొర్ల సత్యంరెడ్డితో పాటు, 30 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి బండి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సండ్ర గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ పగుట్ల వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ గొర్ల శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ కోల వెంకటేశ్వరరావు, తాతారెడ్డి పాల్గొన్నారు.

## పోలింగ్‌కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

### ఖమ్మం కలెక్టర్ వీపీ గౌతమ్



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్

మామిళ్లగూడెం, నవంబరు 21: జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో ఈ నెల 30న జరిగే పోలింగ్‌కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు ఖమ్మం కలెక్టర్ వీపీ గౌతమ్ అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, జాయింట్ ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్‌లో ఖమ్మం జిల్లాలో తీసుకుంటున్న చర్యలపై కలెక్టర్ మాట్లాడారు. జిల్లావ్యాప్తంగా 1,456 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ చేస్తున్నామన్నారు. ఇప్పటికే ఎన్నికల అధికారులు, సిబ్బందికి విడతల వారీగా శిక్షణ తరగతులు నిర్వహించామన్నారు. ఓటర్లకు ఓటర్ స్లిప్పులు అందించామన్నారు. పోలింగ్ విధులు నిర్వహించే ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించామన్నారు. సమావేశంలో జడ్పీ సీఈవో వి.వి.అప్పారావు, డీపీవో హరికిషన్, డీఈవో సోమశేఖరశర్మ పాల్గొన్నారు.

## ఇంటి వద్ద ఓటు వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్యే సుబ్బారావు



ఇంటి వద్ద ఓటు వేస్తున్న వంగా సుబ్బారావు

పెనుబల్లి, నవంబర్ 21: ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా మాజీ ఎమ్మెల్యే వంగా సుబ్బారావు తన స్వగ్రామమైన వీఎం బంజరలో మంగళవారం ఓటు వినియోగించుకున్నారు. కేంద్ర ఎన్నికల ఆదేశాల మేరకు ఇంటి వద్దనే కదలలేని వారికి ఎన్నికల కమిషన్ కల్పించిన ఇంటి ఓటును ఆయన వినియోగించుకున్నారు. ఎన్నికల అధికారులు పూర్తిస్థాయి భద్రతతో ఓటు వినియోగించుకునేలా చూశారు. వంగా మాట్లాడుతూ ఇంటివద్దనే ఓటు వినియోగించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.

## నేషనల్ లెవల్ టెక్నికల్ సింపోజియంకు 'మిస్ట్' విద్యార్థులు

సత్తుపల్లి టౌన్, నవంబర్ 21: కొత్తూరులోని మదర్‌థెరిస్సా ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన బీటెక్, ఈసీఈ, సీఎస్‌సీ విభాగాలకు చెందిన విద్యార్థులకు రెండు రోజుల పాటు జరిగిన నేషనల్ లెవల్ టెక్నికల్ సింపోజియం సదస్సుకు హాజరయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ చలసాని హరికృష్ణ తెలిపారు. ఈ టెక్నికల్ వర్క్‌షాప్‌లో టెక్నికల్ క్విజ్, పేపర్ ప్రజంటేషన్ కు విద్యార్థులు పోటీపడ్డారన్నారు. ఈసీఈ విభాగం నుంచి టెక్నికల్ క్విజ్‌లో నలుగురు రెండు వేర్వేరు టీంలు పాల్గొని ద్వితీయ, తృతీయ బహుమతులు గెలుచుకున్నారని పేర్కొన్నారు. విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ చలసాని సాంబశివరావు, చైర్మన్ కంచర్ల సత్యనారాయణ, ఇంజినీరింగ్ డీన్ జాకీర్‌హుస్సేన్, ఎంవీ రామచందర్‌రావు, బీఎన్‌వీ మధుబాబు, ఉదయకిరణ్, భార్గవ్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వాహనం తనిఖీ



సండ్ర వాహనాన్ని తనిఖీ చేస్తున్న పోలీసులు

సత్తుపల్లి, నవంబర్ 21: ఈనెల 30న జరిగే ఎన్నికల్లో భాగంగా ఎన్నికల సంఘం ఆదేశాలతో మంగళవారం మేడిశెట్టివారిపాలెం అడ్డరోడ్డు వద్ద ఏర్పాటు చేసిన సరిహద్దు చెక్‌పోస్టు వద్ద బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య వాహనాన్ని పోలీసులు తనిఖీ చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మేడిశెట్టివారిపాలెంలో ప్రచారం ముగించుకుని తిరిగి వస్తున్న ఆయన వాహనాన్ని పోలీసులు తనిఖీచేశారు.